




తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక








•సంపుటి : 4 •సంచిక : 194 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ ఆదివారం 11 ఆగస్టు 2024 •పేజీలు : 11 •వెల : 6/-


## సోమవారం
# కవితకు బెయిల్ ?



**అక్షరవిజేత తెలంగాణ :** ఢిల్లీ మద్యం పాలసీ కేసులో తీహార్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకంట్ల కవితకు సోమవారమే బెయిల్ మంజూరయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆమె దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్ సుప్రీం కోర్టులో సోమవారం విచారణకు రానున్నది. వారం రోజుల పాటు ఢిల్లీలో కవిత బెయిలు కోసం న్యాయవాదులతో చర్చలు జరిపి వచ్చిన కేటీఆర్ తెలంగాణ భవన్‌లో మీడియా ప్రతినిధులతో చేసిన చిట్ చాట్‌లో కవితకు బెయిల్ ఖాయం అన్న సంకేతాలు ఇచ్చారు. వచ్చే వారం కవితకు బెయిల్ వస్తుందని .. ఈ అంశం ప్రాసెస్ లో ఉందని కేటీఆర్ అన్నారు. ఆయన చెప్పిన మాటల ప్రకారం.. కవిత బెయిల్ పిటిషన్ సుప్రీంకోర్టులో లిస్టు అయినట్లుగా వివరాలు బయటకు వచ్చాయి. కవిత ఇప్పటి వరకు పదకొండు కేజీల బరువు తగ్గారని .. ఆరోగ్య సమస్యలు ఉన్న కారణంగా మెడికల్ గ్రౌండ్స్ మీద బెయిల్ కోరితే.. కోర్టు సంతృప్తి పడితే బెయిల్ వచ్చినట్లే అని అంటున్నారు. పదిహేడు నెలల పాటు ఇదే కేసులో జైల్లో ఉన్న మనీష్ సిసోడియాకు సుప్రీంకోర్టు బెయిల్ ఇచ్చింది. వచ్చే వారం లోనే ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కు కూడా బెయిల్ వస్తుందని అంటున్నారు.

## అనంత్‌నాగ్‌లో ఉగ్రవాదుల కాల్పులు..
# ఇద్దరు జవాన్లు వీరమరణం..!



**అక్షరవిజేత జమ్మూకశ్మీర్ :** జమ్మూకశ్మీర్ అనంత్‌నగర్ జిల్లాలో ఉగ్రవాదులతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు జవాన్లు వీరమరణం పొందారు. సైనికుడితో పాటు మరో ఇద్దరు పౌరులు గాయపడ్డారు. దక్షిణ కశ్మీర్ జిల్లాలోని కోకెర్‌నాగ్‌లోని అహ్లాన్ గగుర్మండు ప్రాంతంలో ఉగ్రవాదులు సంచారిస్తున్నారన్న సమాచారం మేరకు భద్రతా బలగాలు అక్కడికి చేరుకొని చేరుకొని కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ క్రమంలో అటవీ ప్రాంతంలో నక్కిన ఉగ్రవాదులు తనిఖీలు చేస్తున్న భద్రతా బలగాలపైకి కాల్పులు జరిపారు. అటవీ ప్రాంతంలో ఇద్దరు ఉగ్రవాదులు ఉన్నారని.. వారిని సైనం చుట్టుముట్టినట్లు తెలుస్తున్నది.

ప్రస్తుతం సంఘటనా స్థలంలో భద్రతా బలగాలు, ఉగ్రవాదులకు మధ్య కాల్పులు కొనసాగుతున్నట్లుగా ఆర్మీ అధికారులు తెలిపారు. ఇంతకు ముందు 6న బసంత్‌గఢ్ ప్రాంతంలో సాయంత్రం 4 గంటలకు భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య ఎన్‌కౌంటర్ జరిగిన విషయం తెలిసిందే. రెండు గంటలపాటు ఇరువైపులా కాల్పులు జరిగాయి. ప్రతికూల వాతావరణం, పొగమంచు మధ్య సాయంత్రం వరకు భద్రతా బలగాలు సెర్చ్ ఆపరేషన్ నిర్వహించాయి.

## ప్రభుత్వ పాఠశాలలో అదనపు తరగతి గదులను ప్రారంభించిన నాగ్ అశ్విన్



**అక్షరవిజేత నాగర్‌కర్నూల్ :** భారతదేశం పేరును కల్కి సినిమా ద్వారా ప్రపంచవ్యాప్తంగా చాటిన ప్రముఖ దర్శకుడు నాగ్ అశ్విన్ మన నాగర్ కర్నూల్ బిడ్డ కావడం ఎంతో గర్వకారణం అని ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. నాగ్ ఆశ్విన్ తన సొంతూరు ఐతోల్(తాడూరు మండలం)లోని ప్రభుత్వ పాఠశాలలో సొంత డబ్బులతో నిర్మించిన అదనపు గదులను జిల్లా కలెక్టర్ సంతోష్, డైరెక్టర్ నాగ్ అశ్విన్‌తో కలిసి ఎమ్మెల్యే రాజేశ్ రెడ్డి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేశ్ రెడ్డి మాట్లాడుతూ.. చిన్న వయసులోనే అపారమైన మేధాశక్తితో నాగ్ అశ్విన్ ఈరోజు ప్రపంచ స్థాయిలో భారతదేశ చరిత్రను కల్కి సినిమా ద్వారా చాటారని ప్రశంసించారు. చిన్న పల్లెటూరు నుంచి ప్రపంచానికి తన శక్తిని నిరూపించిన నాగ్ అశ్విన్‌ని యువత, విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. సొంత ఊరికి సేవ చేయాలని భావిస్తున్న నాగ్ అశ్విన్, ఆయన కుటుంబీకుల తపన అభినందనీయమన్నారు. ఆర్థికంగా స్థోమత కలిగిన వ్యక్తులు సేవా భావాన్ని అలవాటుగా చేసుకోవాలన్నారు.

తన తండ్రి ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి స్వగ్రామం తూడుకుర్తిలో ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆస్పత్రికి సొంతంగా 10 ఎకరాల భూమిని అందజేశారని, పేదల కోసం కళ్యాణ మండపం నిర్మించారని, తాడూరు ప్రభుత్వ కళాశాలకు మూడు ఎకరాల స్థలాన్ని, మెడికల్ కళాశాల విద్యార్థులకు బస్సును ఇచ్చారని గుర్తు చేశారు. 20 ఏళ్ల పాటు వైద్యునిగా సేవలందించిన తాను నాన్న స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చి మీ అందరి ఆశీర్వాదంతో ఎమ్మెల్యేను అయ్యానని అన్నారు. ప్రజలకు జీవితాంతం సేవ చేస్తానన్నారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్ ద్వారా అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటామన్నారు. కార్పొరేట్ కంపెనీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు నిధులు తీసుకొచ్చేలా చూస్తానన్నారు. ఐతోల్ గ్రామాన్ని కచ్చితంగా మండలంగా ఏర్పాటు చేసేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. పాఠశాల పెండింగ్ పనులను త్వరలో పూర్తి చేస్తామని రాజేశ్ రెడ్డి తెలిపారు.

## హైదరాబాద్‌లో
# కారు బీభత్సం..!

### -మితిమీరిన వేగంతో వచ్చి ఆటోలు, బైక్‌లను ఢీకొట్టిన వాహనం




**అక్షరవిజేత హైదరాబాద్ :** హైదరాబాద్ నగర పరిధిలోని హుమాయున్ నగర్ పరిధిలోని విజయనగర్ కాలనీలో ఓ కారు బీభత్సం సృష్టించింది. ఆంధ్రాబ్యాంకు సమీపంలో కర్ణాటక రిజిస్ట్రేషన్‌తో థార్ వాహనం వేగంగా వచ్చి రెండు ద్విచక్ర వాహనాలను, ఆటోను ఢీకొట్టింది. ఈ ఘటనలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. అనంతరం థార్ వాహనాన్ని సీజ్ చేశారు. అయితే, ఘటన అనంతరం కారులో ఉన్న ఇద్దరు వ్యక్తులు పరారయ్యారు. అయితే, ప్రమాదం సమయంలో మహిళ కారు నడిపినట్లుగా స్థానికులు తెలిపారు. మితిమీరిన వేగమే ఈ ప్రమాదానికి కారణమని ప్రత్యక్ష సాక్షులు పేర్కొన్నారు. వాహనాన్ని సీజ్ చేసిన పోలీసులు వాహనానికి సంబంధించి వివరాలను తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఘటనకు సంబంధించి ఇంకా పూర్తి వివరాలు తెలియరాలేదు.

## 'సుంకిశాల'పై సమగ్ర దర్యాప్తు జరపాలి

### - సీపీఎం డిమాండ్



**అక్షరవిజేత తెలంగాణ :** సుంకిశాల సైడ్‌వాల్ కూలిన ఘటనపై సమగ్ర దర్యాప్తు జరపాలని, అందుకు బాధ్యులైన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సీఎంఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. సుంకిశాల ప్రాజెక్టు రిటైనింగ్ వాల్ కూలిన ప్రాంతాన్ని సీపీఎం ప్రతినిధి బృందం పరిశీలించింది. నిర్మాణ పనులు చేస్తున్న మెగా ఇంజినీరింగ్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ కాలపరిమితిలో నిర్మాణం పూర్తి చేయకపోవడంతో ఈ ప్రమాదం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం ఈ ప్రాజెక్టుపై జరుగుతున్న పనులను పర్యవేక్షించడం లేదన్నారు. కూలిపోయిన సమయంలో పనిచేసే వారు లేకపోవడంతో ప్రాణనష్టం జరుగలేదన్నారు. పర్వేదుల నుంచి సుంకిశాల ప్రాజెక్టు వరకు రోడ్డు అధ్వాన్నంగా ఉందని.. రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ పనులు కూడా చేయలేదన్నారు. నిర్మాణం చేస్తున్న సంస్థ కొన్ని జాగ్రత్తలు తీసుకొని ఉంటే ఈ ప్రమాదం జరిగి ఉండేది కాదని, వరదలు పైనుంచి వస్తున్నప్పుడు సిమెంట్ పనులు చేయడం, సరిగా క్యూరింగ్ కాలేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జరుగుతున్న పనులపై నిరంతరం పర్యవేక్షణ పెట్టి త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) ప్రతినిధి బృందం ప్రభుత్వాన్ని కోరింది. ఈ ప్రతినిధి బృందంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, నాయకులు బండా శ్రీశైలం, కూనురెడ్డి నాగిరెడ్డి, చిన్నపాక లక్ష్మీనారాయణ, మహమ్మద్ సలీం, పీ నర్సిరెడ్డి, దండంపల్లి సత్తయ్య, షేక్ బషీర్, పూల సత్యనారాయణ, దుబ్బ రామచంద్రం, బాపురెడ్డి ఉన్నారు.

# తాడిపూడి ఎత్తిపోతల పథకం కాలువల పనులు పూర్తి చేయాలి

**-రైతుల భూములకు సాగునీరు అందించాలి.**

**-తాడిపూడి కాలువలు పూర్తి అయితే రైతులకు, ప్రజలకు ఎంతో మేలు**

**-ఎం.నాగులపల్లిలో తాడిపూడి ఎత్తిపోతల ఆయకట్టు రైతులు సమావేశం**





**అక్షర విజేత, గోపాలపురం,** : తాడిపూడి ఎత్తిపోతల పథకం కాలువల పనులు వెంటనే పూర్తి చేయాలని, అందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయింపు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ కోరారు.

శనివారం ద్వారకాతిరుమండలం ఎం.నాగులపల్లిపాల ఉత్పత్తిదారుల సహకార సంఘం ఆవరణలో తాడిపూడి ఎత్తిపోతల పథకం ఆయకట్టు రైతుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి గారపాటి చంద్రరావు అధ్యక్షత వహించారు. సమావేశంలో రైతుల సమస్యలు చర్చించి తీర్మానాలు ఆమోదించారు.

ముఖ్యఅతిథిగా విచ్చేసిన కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని 2 లక్షలు ఎకరాలకు సాగునీరు అందించే తాడిపూడి ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేయకపోవడం వలన రైతాంగం ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. భూగర్భ జలాలు అడుగంటిపోయి బోర్లు సక్రమంగా పనిచేయక అనేక సందర్భాల్లో సాగునీరు అందక పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ద్వారకా తిరుమల, దెందులూరు మండలాల్లో వేలాది ఎకరాలకు తాడిపూడి ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు అందించే అవకాశం ఉన్నా నిధులు కేటాయింపు లేకపోవడం వలన కాలువల పనులు పూర్తి కాలేదన్నారు. రైతుల నుండి భూ సేకరణ చేసి అరకొరగా కాలువలు త్రవ్వి వదిలేయడం వలన జంగిల్ పెరిగిపోయిందన్నారు. అనేక చోట్ల కాలువ పూడి పోయిందని చెప్పారు. తాడిపూడి ఎత్తిపోతల పథకం పేరుతో భూ సేకరణ చేసి కొంతమంది రైతులకు పరిహారం కూడా ఇవ్వలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తాడిపూడి ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేసేందుకు నిధులు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో వీరవల్లి సత్యనారాయణ, గోవాడ గోపాలం, గుర్రం రాంబాబు, ఈ డే, పోలుకొండ నాగరాజు, ఏంట్ర రాజు, మద్ది రాముడు, తదితర కాలువ ఎటుగటు రైతులు పాల్గొన్నారు

# సెల్ టవర్ వలన మానవులకు హాని

**- సెల్ టవర్ నిర్మాణాన్ని అడ్డుకున్న బేతేలు నగర్ కాలనీవాసులు**

**- జనవాసాల మధ్య సెల్ టవర్ నిర్మించడానికి వీలులేదు**

**- అనుమతులు రద్దు చేయాలని కాలనీవాసుల డిమాండ్**





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** సెల్ టవర్ మాకు వద్దంటూ 21వ వార్డ్ కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు. వికారాబాద్ జిల్లా వికారాబాద్ మున్సిపల్ కేంద్రంలోని బేతేలు నగర్ కాలనీలో నిర్మిస్తున్న సెల్ టవర్ నిర్మాణాన్ని ఆపాలని స్థానిక కాలనీవాసులు శనివారం నాడు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కాలనీవాసులు మాట్లాడుతూ సెల్ టవర్ నిర్మాణ పనులు కొనసాగిస్తుంటే కాలనీ వాసులు అడ్డుకున్నారు. శనివారం నాడు నిర్మాణానికి ప్రయత్నించగా విషయం తెలుసుకున్న స్థానికులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకొని టవర్ నిర్మాణం చేపట్టవద్దని టవర్ నిర్మాణం ద్వారా అనేక సమస్యలు ఏర్పడతాయని వాపోయారు.సెల్ టవర్ నిర్మాణానికి మున్సిపల్ అధికారులు అనుమతులు ఇచ్చారని సెల్ టవర్ నిర్మాణ దారుడు చెప్తున్నాడని కానీ స్థానిక ప్రజల అనుమతి లేకుండా మున్సిపల్ అధికారులు ఎలా అనుమతులు ఇచ్చారని మండిపడుతున్నారు. ఇళ్ల మధ్య సెల్ టవర్ నిర్మాణం వల్ల అనేక ఆరోగ్య సమస్యలతో పాటు రేడియేషన్ ప్రభావంతో క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో ఖాళీ స్థలాలు ఉన్నప్పటికీ బేతే నగర్ లో జనవాసాల మధ్య నిర్మాణం తక్షణమాపాలని డిమాండ్ చేశారు.టవర్ నిర్మాణం కొరకు మున్సిపల్ అధికారులు రద్దుచేసి ఎవరు నిర్మాణాన్ని నిలిపివేసి మరో చోట ఎక్కడైనా నిర్మించేలా చూడాలని కాలనీవాసులు అధికారులు వేడుకుంటున్నారు. కాలనీవాసుల సమస్యలను పట్టించుకోకుండా సెల్ టవర్ నిర్మాణాన్ని కొనసాగిస్తే మున్సిపల్ కార్యాలయం పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని కాలనీవాసులు హెచ్చరిస్తున్నారు.

# నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి

**-మానవ మనుగడకు మొక్కలే ఆధారం**

**-సకాలంలో వర్షాలు కురిసేందుకు చెట్లు దుహదపడతాయి**

**-పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత**

**-జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శనివారం వన మహోత్సవం కార్యక్రమం లో భాగంగా మున్సిపల్ పరిధిలోని 14వ వార్డు, 23 వ వార్డు లలో గల పార్కులలో మున్సిపల్ చైర్మన్ మంజుల రమేష్ లతో కలిసి మొక్కలు నాటి నీళ్లు పోశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మానవ మనుగడ కు మొక్కలే ఆధారమని, సకాలంలో వర్షాలు కురిసేందుకు చెట్లు దోహద పడతాయని,పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని అన్నారు.పార్కుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ పార్కుల అభివృద్ధితోపాటు ప్రజలకు ఉపయోగ పడే వాకింగ్ ట్రాక్ లను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కమిషనర్ ను కలెక్టర్ ఆదేశించారు. పార్కుల్లో యోగ బెడ్స్ ను, పిల్లలు ఆడుకునేందుకు వీలుగా వివిధ పరికరాలను ఏర్పాటు చేయాలనీ కలెక్టర్ తెలిపారు. వార్డులవారీగా పారిశుద్ధ కార్యక్రమాలను చేపట్టి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. 23 వ వార్డు చిన్నారుల తో పార్క్ లో మీకు ఎలాంటి ఆట వస్తువులు కావాలని పిల్లలతో ముచ్చటించారు.

మున్సిపల్ సిబ్బంది, డి ఆర్ డి ఎ, ఆర్ పి లతో మాట్లాడి వారికి ఉన్న సమస్య లను వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, కమిషనర్ జాకీర్ అహ్మద్, మున్సిపల్ కౌన్సిలర్లు , రామస్వామి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడటమే యూటీఎఫ్ ధ్యేయం

**-విద్యా సంస్థలన్నీ ఒకే గొడుగు కింద కి తీసుకురావాలి**

**-యుటిఎఫ్ 51 ఆవిర్భావ పతక ఆవిష్కరణలో జిల్లా అధ్యక్షులు సిహెచ్ వెంకటరత్నం**





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** ఆగస్టు 10, 1974 నా ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అధ్యయనము ,అధ్యాపనము, సామాజిక స్పృహ అనే లక్ష్యాలతో పురిడిపోసుకుని 50 వసంతాలు పూర్తిచేసుకుని 51వ వసంతంలోకి అడుగుతున్న సందర్భంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టీఎస్ యుటిఎఫ్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ వెంకటరత్నం అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ సీనియర్ నాయకురాలు జిల్లా కార్యదర్శి శ్రీమతి ఎస్ నీలమ్మ పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సిహెచ్ వెంకటరత్నం మాట్లాడుతూ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అనేక పోరాటాలు నిరసన కార్యక్రమాలు ధర్నాలు నిర్వహించి ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రంలోనూ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించడంలో శాయశక్తుల కృషి చేస్తూ అనేక విజయాలు సాధించి సుదీర్ఘ పోరాటాలు చేసి నిరంతరం ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణ కోసమే పని చేస్తూ ఉమ్మడి రాష్ట్రంలోనూ దేశంలోనూ మేటి సంఘంగా ఎదుగుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ఛాంపియన్గా నిలబడుస్తూ అంతరాలు లేని విద్య కోసం నిరంతరం కృషి చేస్తూ విద్యా వ్యవస్థలో ఉన్న అంతరాలను ఏకరు పెడుతూ నిరంతరం ప్రభుత్వ ప్రభుత్వంతో ప్రాతినిధ్యాలు చర్చలు చేస్తూ సదస్సులు నిర్వహిస్తూ 50 సంవత్సరాలు పూర్తి చేసుకుని 51 వ సంవత్సరంలోకి అడుగు పెట్టిందని అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ నిధులతో నడిచే పాఠశాలలు వివిధ యాజమాన్యాల వారిగా స్కీములవారిగా ఉన్నాయని ఈ వివిధ రకాల పాఠశాలలను ఒకే గొడుగు కిందికి తీసుకురావాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సీనియర్ నాయకులు నీలమ్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయులకు సమస్యల పరిష్కారంలో ముందుండి నడిపిస్తుందని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీమతి కృష్ణవేణి జిల్లా కార్యదర్శి శ్రీమతి నీలమ్మ వికారాబాద్ మండల అధ్యక్షులు వినోద్ కుమార్ నవాపేట అధ్యక్షులు రాములు ధరూరు ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ పూడూరు ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ ముమ్మిడిపేట మండల ప్రధాన కార్యదర్శి పరమేశ్వర్ జిల్లా కమిటీ సభ్యులు లక్ష్మయ్య యాదయ్య కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# అవగాహన లేమితో రాజప్రసాదన్నికి ముప్పు..!

**-ఎన్ని ఇబ్బందులు ఉన్న రాజప్రసాదన్ని కాపాడుకుందాం..!**

**-ముందస్తు ఆలోచన అవగాహన లేని రోడ్ల నిర్మాణం.**

**-రాజమహల్ కి వర్షపు నీరుతో ముప్పు వాటిల్లేల ఉంది.**

**వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి.**



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.** : వనపర్తి జిల్లాకే తల మాణికంగా ఉండే రాజప్రసాదం (రాజా గారి బంగ్లా) పాలిటెక్నిక్ కళాశాలలో ముందస్తు ఆలోచన, అవగాహన లేకుండా ఏర్పాటు చేసిన సిసి రోడ్లు నేడు రాజప్రసాదానికే ఇబ్బందిగా మారాయని, వాటి నిర్మాణంతో వర్షపు నీరు పూర్తిగా రాజమహల్ లోకి చేరి రాజమహల్ కి ముప్పు వాటిల్లేల ఉందని, గొప్ప చరిత్ర కలిగిన రాజప్రసాద్ ఎన్ని ఇబ్బందులు వచ్చినా కాపాడుకుంటామని వనపర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ మేఘా రెడ్డి గారు పేర్కొన్నారు

శనివారం ఆయన, రోడ్లు భవనాల శాఖ అధికారులతో కలిసి రాజభవనాన్ని సందర్శించి పరిశీలించారు.రాజ భవనంలోకి నీరు రాకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అవసరమైతే నీటిపారుదల శాఖ డ్యామ్ సేఫ్టీ అధికారి వనపర్తి వాస్తవ్యుడైన శ్రీనివాస్ రెడ్డి గారి సహకారం తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు గత ప్రభుత్వ పాలకూడా లాగా ఇష్టానుసారంగా పనులు చేయకూడదని, హిస్టారికల్ ప్లేస్ లైన్ ఇలాంటి వాటిని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని ఎంఎల్ఏ సూచించారు.త్వరలోనే రాజ ప్రసాదానికి పూర్వపుకల వచ్చేలా తీర్చిదిద్దుతామని అయన అన్నారు.పట్టణ వాసులు, జిల్లా వాస్తవ్యులు, మేధావులు విజ్ఞులు, పెద్దలు సైతం హిస్టారికల్ ప్లేస్ లను కాపాడుకునేందుకు తమ వంతుగా సహకరించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పత్లాపూర్ హనుమాన్ ఆలయం వద్ద మహా అన్నదాన కార్యక్రమం



అక్షర విజేత జుక్కల్ నియోజకవర్గ ప్రతినిధి : కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని పత్లాపూర్ హనుమాన్ ఆలయం వద్ద శ్రావణ మాస మొదటి శనివారం పురస్కరించుకొని గ్రామస్తులు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ శ్రావణమాసం ప్రతి సోమవారం, శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. శ్రావణమాసంలో వివిధ గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ఆలయ దర్శనం చేసుకొని అన్నదాన కార్యక్రమంలో పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్ సార్, రాము,ఇంగు రాములు, లక్ష్మణ్ గొండ,గురునాథ్ అప్ప,బాలాజీ, లక్ష్మన్ అప్ప, గ్రామ పెద్దలు యువకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేయాలి





అక్షర విజేత మందమర్రి : ఆదివాసీల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేయాలని ఆదివాసీల సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్ది భార్గవ్ ప్రభుత్వాన్ని కోరారు ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఆయన మాట్లాడుతూ అడవిని నమ్ముకొని ఎలాంటి కల్మషం లేని వ్యక్తులు ఆదివాసీలని పేర్కొన్నారు గత కొన్ని ఏళ్లు గా ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల అభివృద్ధికి నోచుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఆదివాసీల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక పథకాలను తీసుకువచ్చి నిరుద్యోగులకు సబ్సిడీ రుణాలు అందజేయాలని ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అప్పుడే ఆదివాసీల అభివృద్ధి సాధ్యపడు తుందని పేర్కొన్నారు . ఆదివాసుల హక్కులను ప్రభుత్వం కాపాడాలని సూచించారు ఆదివాసీల హక్కుల కోసం నిరంతరం తాము పోరాటం నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆ సంఘం పెద్దలు మద్ది రామచందర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో నాయకులు రాజకుమార్ అరుణ్ కుమార్ రాయమల్లు శ్రీధర్ భీమ్సేన్ ఆకాష్ కౌశిక్ లడ్డు మదన్ మల్లేష్ పేర్కొన్నారు.

# ప్రతి ఇంటిపై జెండా కార్యక్రమం



అక్షర విజేత కృష్ణ : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమం లో భాగంగా క్రిష్ణ మండలం లోనీ హిందూపూర్ గ్రామం లో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని సుబ్రపర్చి పూల మాల వేసి నివాళులు అర్పించిన బీజేపీ రాష్ట్ర నాయకులు బి కొండయ్య, బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి, వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో జాతీయ భావాన్ని, దేశ భక్తిని పెంపిందించాలనే ఉద్దేశం తో ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు స్వాతంత్ర దినోత్సవ ఆగష్టు 15 నాడు ప్రతి ఇంటీ పై జాతీయ జెండా ఎగురవేయాలని పిలుపు నిచ్చారు కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శ ఉత్కూర్ భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు సోంశేఖర్ గౌడ్, జిల్లా కార్యదర్శి కల్లూరి నాగప్ప,బీజేవైఎం జిల్లా నాయకులు వావిల్లా రవికుమార్,మండల ప్రధాన కార్యదర్శులు నల్లే నర్సప్ప, దండు రాఘవేంద్ర, సీనియర్ నాయకులు పిట్టల చంద్రశేఖర్ స్థానిక నాయకులు మల్లారెడ్డి గౌడ, ప్యాట్ల సిద్దప్ప, గౌరీశంకర్, గురుపు మల్లేష్, హనమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తి భావంతో మానసిక ప్రశాంతత లభిస్తుంది

**-మరకత శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన.**

**- అనంతలక్ష్మి, చిన్న శ్రీశైలం యాదవ్.**



అక్షర విజేత, శంకర్ పల్లి : శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11 వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో శనివారం రోజున విశ్వహిందూ సంక్షేమ పరిషత్ నేషనల్ జనరల్ సెక్రెటరీ అనంత్ లక్ష్మి, చిన్న శ్రీశైలం యాదవ్ స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకం చేశారు. ఆలయ ప్రధాన పూజారి సాయి శివ కి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వారు మాట్లాడుతూ ప్రతి హిందూ బంధువు ఆలయాలను తప్పకుండా సందర్శించాలన్నారు. భక్తి భావంతో మానసిక ప్రశాంతత లభిస్తుందని వారు అన్నారు. ఆలయ అధ్యక్షుడు సదానందం గౌడ్, ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డిలు వారికి స్వామి వారి శేష వస్త్రంతో సన్మానించి, చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ప్రభుత్వ కార్యాలయాలలో సెక్షన్ 5(2),5(3) ను అనుసరించి సమాచార హక్కు చట్టం బోర్డులను ఏర్పాటు చేయాలి

**-సమాచార హక్కు చట్టం కమిషనర్లను నియమించాలి**





అక్షర విజేత/మరికల్/ ధన్వాడ : మరికల్/ నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్లో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు పంతికి చిన్నయ్య ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్ పాల్గొని, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల వారీగా ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సరైన సమాచార హక్కు చట్టం బోర్డులు లేవు. కొన్ని కార్యాలయాల్లో పాత అధికారుల పేర్లుతో ఉన్న బోర్డ్ లు ఉంటే తొలగించి, ప్రస్తుత కొత్త అధికారుల పేర్లతో బోర్డులు ఏర్పాటు చేసి, అందులో పౌర సమాచార అధికారుల పేర్లు, సహాయ పౌర సమాచార అధికారుల పేర్లు, అప్పిలేట్ అధికారుల పేర్లు వారి మొబైల్ నెంబర్లతో సహా రాయాలి.రాష్ట్రంలోని చాలా ప్రభుత్వ కార్యాలయాల్లో సరైన %=×% -2005బోర్డులు లేక ప్రజలు ఇబ్బందులు పడి సమాచారం ఎవరిని అడగాలో తెలియని పరిస్థితిలో ఉన్నారనీ, అందుకు అన్ని ప్రభుత్వ శాఖలలో సెక్షన్ 5(2),5(3) ప్రకారం సమాచార హక్కు చట్టం బోర్డులు ఏర్పాటు చేయాలి అని అన్నారు.

అలాగే ప్రభుత్వం వెంటనే %=×% కమిషన్ నియమించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో నారాయణపేట అసెంబ్లీ ఇంచార్జ్ ఎడ్ల కురుమయ్య, మక్తల్ అసెంబ్లీ అధ్యక్షులు మ్యతారి గోపాల్, కృష్ణ మండల ప్రధాన కార్యదర్శి జిందప్ప, అసెంబ్లీ నాయకులు గణేష్, మండల నాయకులు సందకృష్ణ తదితరులు పాల్గొన్నారు..

# మోటార్లకు కెపాసిటర్లు ఏర్పాటు చేసుకోవాలి

**- రైతులు విద్యుత్ ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి**

**- తొర్రూర్ డి ఈ మధుసూదన్**



అక్షర విజేత మరిపెడ:- రైతులు విద్యుత్ ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మోటర్లు కాలిపోకుండా ఉండేందుకు మోటార్లకు కెపాసిటర్ లు ఏర్పాటు చేసుకోవాలని విద్యుత్ శాఖ తొర్రూర్ డిఈ మధుసూదన్ సూచించారు. సీఎం డి ఆదేశాల మేరకు శనివారం మరిపెడ మండలంలోని చిల్లం చెర్ల గ్రామంలో విద్యుత్ శాఖ పొలంబాట కార్యక్రమంలో మరిపెడ సబ్ డివిజన్ ఏడిఈ లోక్ నాద్ రెడ్డి తో కలసి డి ఈ పాల్గొన్నారు.ఈ సందర్భంగా డి ఈ మాట్లాడుతూ విద్యుత్ సరఫరా లో తరుచూ హెచ్చుతగ్గులు అవుతుంటాయి. రైతులు కెపాసిటర్ లు అమర్చక పోవడం తో మోటార్లు తో పాటు ట్రాన్స్ఫార్మర్స్ పై అధిక భారం పడి కాలిపోతుంటాయన్నారు. అందుకు రైతులు కెపాసిటర్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. విద్యుత్ ప్రమాదాలకు గురికాకుండా ఉండేందుకు స్టార్టర్లకు ప్లాస్టిక్ డబ్బాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అదేవిధంగా పంట పొలాలల్లో విద్యుత్ స్తంభల మధ్య లూజ్ లైన్లు, వంగిన విద్యుత్ పోల్స్ లేకుండా పొలం బాట కార్యక్రమంలో సరిచేయనున్నట్లు తెలిపారు. రైతులు సహకరించాలన్నారు.సీఎం డి ఆదేశాల మేరకు మరిపెడ,ఎల్లంపేట,చిన్నగూడూరు సెక్షన్లో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట కార్యక్రమంను నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లంపేట ఏఈ అజయ్,సబ్ ఇంజనీర్ రూభినా,లైన్ మెన్ వెంకన్న, రైతులు పాల్గొన్నారు..

# బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ బట్టాచార్యకు సిపిఎం దేవరపల్లి మండల శాఖ నివాళులు



అక్షర విజేత, గోపాలపురం, : బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి సిపిఎం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు బుద్ధదేవ్ భట్టాచార్యకు ఘన నివాళులు అర్పించిన. దేవరపల్లి సిపిఎం పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం జరిగింది . సిపిఎం సీనియర్ నాయకులు కొత్త గుండి రత్నాజీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తొలుత బుద్ధదేవ్ చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు పిన్నమ్మ నేని సత్యనారాయణ సభ్యులు దుర్గారావు పూలమాల వేసి నివాళు లర్పించారు. సంతాప సూచకంగా రెండు నిముషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా సిపిఎం తూర్పుగోదావరి జిల్లా కమిటీ సభ్యులు ఎం. సుందర్ బాబు మాట్లాడుతూ

బెంగాల్ పార్టీఉద్యమంలో కామ్రేడ్ బుద్ధదేవ్ బట్టాచార్య పాత్ర ఎంతో విలువైందని 35 సంవత్సరాల పాటు మంత్రిగా పనిచేశారని,11 సంవత్సరాలు ముఖ్య మంత్రిగా పని చేసారని తెలిపారు. సెమీ ఫాసిస్టు టెర్రరిజం వచ్చిన సమయంలో విద్యార్థి ఉద్యమంలో అనిల్ బిశ్వాస్తో కలిసి అత్యంత కీలకంగా వ్యవహరించారని తెలిపారు. చనిపోయే వరకూ రెండుగదుల ఇంట్లోనే నివసిస్తూ నిరాడంబర జీవితం గడిపారని అన్నారు.

బుద్ధదేవ్ భట్టాచార్య ప్రజా ఉద్యమంతోపాటు రచయితగా సాంస్కృతిక ఉద్యమంతో ఆయన జీవితం ముడిపడి ఉందని తెలిపారు. బెంగాల్ పారిశ్రామికంగా ఆధునీకరించి యువతకు ఉపాధి కల్పించే కార్యక్రమం తృణమూల్ అరాచక ప్రవర్తన వల్ల మధ్యలోనే ఆగిపోయిందని చెప్పారు. ఉపాధి కల్పన చాలా ముఖ్యమైన అంశంగా ఆయన పరిగణించారని పేర్కొన్నారు. బెంగాల్లో కమ్యూనిస్టు చరిత్ర మహోన్నతమైందనిఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే బుద్ధదేవ్ కు అర్పించే ఘన నివాళని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు. పిన్నమని సత్యనారాయణ, వేల్పూరి దుర్గారావు, జుత్తుగ శీను, హబీబ్, ఎం రమేష్, నాగు తదితరులు పాల్గొన్నారు.

# తాసిల్దార్ షబ్బీర్ ను సన్మానించి కాంగ్రెస్ నాయకులు



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గంలో గల భీంగల్ మండల నూతన తాసిల్దారిగా షబ్బీర్ బాధ్యతలు చేపట్టారు. భీంగల్ మండల నూతన తాసిల్దారుగా షబ్బీర్ బాధ్యతలు స్వీకరించడంతో స్థానిక భీంగల్ కు చెందిన మాజీ మున్సిపల్ చైర్పర్సన్ కాంగ్రెస్ నాయకులు మల్లెల రాజాశ్రీ లక్ష్మణ్, రత్నం ఎన్ఎస్యుఐ జిల్లా ఉపాధ్యక్షులు రెహమాన్ తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, మరియు స్థానిక రెవెన్యూ క్రింది స్థాయిఅధికారులు, సిబ్బంది నూతన తాసిల్దార్ షబ్బీర్ కు పూలమాలలు వేసి, శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన తాసిల్దార్ కు శు భాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. భీంగల్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ నూతన తాసిల్దార్ కు తమ వంతు అన్ని విధాలుగా సహకారాలు అందిస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రతి పథకాన్ని నిజమైన అర్హులకు అందించేలా కృషి చేయాలని తాసిల్దార్ కు విన్నవించారు.

## బిజెపి ఓబిసి గీతా సెల్ (గౌడ విభాగం ) జిల్లా కో కన్వీనర్ గా శ్రీకాంత్ గౌడ్ నియామకం





అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి : భారతీయ జనతా పార్టీ ఓ బిసి సెల్(గౌడ్ విభాగం) జిల్లా కో కన్వీనర్ గా శ్రీకాంత్ గౌడ్ ను నియమితులయ్యారు ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ,నాపై నమ్మకంతో నాకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి గీత కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి, నీకా సెల్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ పటేల్ వెంకటేష్ గౌడ్, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు పాండు గౌడ్, భారతీయ జనతా పార్టీ వికారాబాద్ జిల్లా అధికార ప్రతినిధి రాజేందర్ గౌడ్, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### -గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు



అక్షర విజేత, గోపాలపురం, : తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం

గోపాలపురం మండలం వేళ్ళ చింతలగూడెం గ్రామంలోహెల్త్ సెంటర్ ను ప్రారంభించిన గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ హెల్త్ సెంటర్ ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన ఇన్చార్జి దొడ్డిగర్ల సువర్ణ రాజు , తెలుగుదేశం నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## మంచినీటి సరఫరా కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే

### -మద్దిపాటి వెంకటరాజు





అక్షర విజేత, గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం గోపాలపురం మండలం పెద్దాపురం గ్రామంలో కొర్లపాటి రామారావు పుష్పావతి దంపతుల కుమారుడు వీర కృష్ణ లా జ్ఞాపకార్థం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మంచినీటి సరఫరా కేంద్రము ను ప్రారంభించిన గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు శుద్ధి చేసిన మంచినీటిని అందించడానికి దాతల సహాయ సహకారాలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం నియోజకవర్గ జనసేన ఇన్చార్జి దొడ్డిగర్ల సువర్ణ రాజు కొర్లపాటి రవికాంత్ కుటుంబ సభ్యులు సర్పంచ్ గోళ్ళ దండియా, ఎంపీటీసీ సనమండ్ర కొండయ్య, సాంబమూర్తి తదితర తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ స్వర్ణోత్సవాలు



అక్షర విజేత, గోపాలపురం : తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి మండల ప్రాథమిక పాఠశాల మెయిన్ నందు మండల అధ్యక్షుడు ఎల్ వి వి రామారావు అధ్యక్షతన, జిల్లా గౌరవాధ్యక్షులు హుస్సే శంకరుడు చే యుటిఎఫ్ పతాక ఆవిష్కరణ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రామారావు మాట్లాడుతూ యుటిఎఫ్ అనేది హక్కులకు కోసమే పోరాడడం కాకుండా బాధ్యతలను కూడా సక్రమంగా నిర్వహించడంలో ఎల్లప్పుడూ ముందుంటుందని తెలియజేశారు. మండల గౌరవ అధ్యక్షులు ఓరుగంటి శివరాజు మాట్లాడుతూకొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఉపాధ్యాయులకు ప్రతిరోజూ పాఠశాలల్లోని బాత్రూంల ఫోటోలు తీసి అప్లోడ్ చేసే విధానాన్ని తొలగించడం పట్ల ఉపాధ్యాయ వర్గం అంతా హర్షం వ్యక్తం చేశారని తెలియజేశారు. ఇదే విధంగా బోధనేతర పనులు ఒక్కొక్కటిగా తొలగిస్తూ ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితం చేస్తే మంచి ఫలితాలు వస్తాయని ఆ దిశగా ఈ ప్రభుత్వం ఉపాధ్యాయులు పక్షాన ఉంటుందని భావిస్తున్నట్లు మండల మహిళా అధ్యక్షురాలు రమాజనకి తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు కొమారపు ఉమాకాంత్ ,కొడమంచిలి భూషణం, పోలమటి వెంకటరావులు పాల్గొన్నారు

## మహిళలు సమానత్వం కోసం బలమైన పోరాటాలు నిర్మించాలి

### -పీవోడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు ఝాన్సీ



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : అన్ని రంగాలలో మహిళల సమానత్వం కోసం బలమైన పోరాటాలు నిర్మించాలని పి వో డబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు జి.ఝాన్సీ మహిళలకు పిలుపునిచ్చారు. శనివారం నిజామాబాద్ నగరంలో ద్వారకానగర్ ఇఫ్టు కార్యాలయంలో పీవోడబ్ల్యూ నిజామాబాద్ జిల్లా 7వ మహాసభ నిర్వహించారు. ముందుగా పీవోడబ్ల్యూ జెండాను జిల్లా అధ్యక్షురాలు ఆకుల అరుణ ఎగురవేశారు. అనంతరం ఏర్పాటు చేసిన జిల్లా మహాసభలో రాష్ట్ర అధ్యక్షురాలు జి.ఝాన్సీ మాట్లాడుతూ సమాజంలో మహిళల పోరాటాల ఫలితంగా ప్రభుత్వాలు అనేక చట్టాలు తీసుకువచ్చాయని, కానీ నేడు ప్రభుత్వాలు మహిళా చట్టాలను అమలు చేయటం లేదని అన్నారు. కోట్లాడి సాధించుకున్న హక్కులను ప్రభుత్వాలు వెనక్కి తీసుకోపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా హక్కుల కోసం నిరంతరం పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. దేశ వ్యాప్తంగా వయస్సుతో సంబంధం లేకుండా మహిళలపై అత్యాచారాలు, హత్యలు, దాడులు చేస్తున్నారని వాటిని అరికట్టాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మనువాద భావజాలం, సామ్రాజ్యవాద విషసంస్కృతిలో బాగంగానే ఇలాంటివి జరుగుతున్నాయి అని అన్నారు. స్థిరమైన ఉపాధి అవకాశాల కోసం పోరాడాలని, 33 శాతం మహిళా రిజర్వేషన్స్ అమలు చేయాలని, మత్తు పదార్థాలు, మద్యానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. నిజామాబాద్ జిల్లాలో విప్లవాత్మక మార్పు కోసం మహిళలు చైతన్యవంతమై, బలమైన పోరాటాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో వక్తలుగా వచ్చిన సీపీఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పిట్ల సరిత లు ప్రసంగిస్తూ.. ఆటవిక యుగం నుండి సమాజ పరిణామ క్రమంలో అభివృద్ధిలో మహిళా పాత్రే కీలకం అన్నారు. నేటికీ మహిళలు ప్రాధాన్యత ఉంటే మహిళ పథకాలు, మహిళల చుట్టూ రాజకీయాలు, దేశ రాజకీయాలను ప్రభావితం చేస్తున్నారో అర్థం అవుతుంది అన్నారు. స్త్రీ, పురుష సమానత్వానికై ఈ ప్రభుత్వాల మీద పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్ష, కార్యదర్శులు నీలం లక్ష్మి, సంజన, పద్మ, చిట్టెక్క, వెల్పూర్ లక్మి, అనంతక్కా, భారతి, డిశెట్టి రాధ, పుష్పాలత, అనురాధ, శైలజ, మహాసభ ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యార్థుల చదువుతోపాటు ఆరోగ్యం పైన దృష్టి సారించాలి

### -రాష్ట్ర మైనారిటీ గురుకులాల కార్యదర్శి ఆయేషా మస్రత్ ఖానం

అక్షరవిజేత,జైనూర్ : విద్యార్థుల చదువుతోపాటు ఆరోగ్యం పైన ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర మైనారిటీ గురుకులాల కార్యదర్శి ఆయేషా మసరత్ ఖానం అన్నారు. శనివారం ఆసిఫాబాద్ జిల్లా జైనురు మండల కేంద్రంలో నూతనంగా ప్రారంభమైన మైనారిటీ గురుకుల పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. పాఠశాలకు సంబంధించిన రికార్డులు పరిశీలించారు. పాఠశాలలో కల్పిస్తున్న వసతులు, సౌకర్యాలపై ఆరా తీశారు. విద్యార్థులతో అందిస్తున్న భోజనం యొక్క మెనూ అమలు తీరు పై అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో నెలకొని ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తూ నాణ్యమైన విద్య అందించడానికి మైనారిటీ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేస్తుందని ప్రతి ఒక్కరూ బాధ్యతయుతంగా వ్యవహరిస్తూ విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగు పరిచేందుకు కృషి చేయాలన్నారు. అదేవిధంగా విద్యార్థుల ఆరోగ్యం పైన ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జైనూర్ గురుకుల పాఠశాలతో పాటు



ఆసిఫాబాద్, కాగజ్ నగర్ లో ఉన్న గురుకులాలను పరిశీలించనున్నట్లు తెలిపారు.

## ప్రతి ఒక్కరు తమ ఇళ్ళపై జాతీయ జండాను ఎగురవేయాలి

**అక్షర విజేత, నిజామాబాద్ సిటీ :** ప్రతి ఒక్కరు తమ ఇళ్ళపై జాతీయ జండాను ఎగురవేయాలని బిజెపి మండల అధ్యక్షులు రోషన్ లాల్ బోర అన్నారు. శనివారం హర్ ఘర్ తీరంగా అభియాన్ లో భాగంగా బీజేపీ ఆధ్వర్యంలో నగరంలో సమర యోధుడు లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహాన్ని శుద్ధి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ భారతీయ పార్టీ పిలుపు మేరకు స్వతంత్ర దినోత్స్వవ సందర్భంగా రాబోయ్ తరాలకు వారి చేసిన త్యాగాలు అదేవిధంగా ప్రతి పౌరిడికి ఈ దేశం పైన భక్తి బాధ్యత గౌరవం పెరగాలని. కుల మత లకు చిన్న పెద్ద కుటుంబాలకు



ధనిక పేద తేడా లేకుండా అందరూ 15 ఆగస్ట్ రోజున ఇంటి పైన జాతీయ జెండా ఎగురవేయాలని కోరారు. లాల్ బహదూరు శాస్త్రి స్వతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. సహాయ నిరాకరణ ఉప్పు సత్య గ్రహ క్విట్ ఇండియా ఉద్యమము లో పాల్గొని సుమారు 9 సంవత్సరలు జెల్లో ఉన్నాడన్నారు. స్వతంతం వచ్చిన తరువాత దేశానికి రెండోవ ప్రధాని గా సేవలు అందించారని, ఇండో పాకిస్థాన్ యొద్ధం ఓపందంలో సమయం లో అకస్మాతుగా మరణించారన్నారు. ఈ కార్యక్రమంలో సాయిరాం, శీల శ్రీనివాస్, బొబ్బిలి వెను, దొంతుల రవి, ఆనంద్ రావు, సంజీవ్, సాయి, ప్రవీణ్, బంటు పంది తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు



**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మున్సిపల్ పరిధిలోగల భీంగల్ పట్టణంలో సీఎం రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు పలు వార్డులలో కౌన్సిలర్ నరసయ్య, కన్నె సురేందర్, వార్డు అధ్యక్షులు నల్లూరు లింబాద్రి, ఈజీఎస్ ఏపిఎం నరసయ్య, తోపాటు మహిళా కౌన్సిలర్లు, స్వయం సహాయక గ్రూపు మహిళలు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, పలు వీధులలో మొక్కలు నాటారు. అంతేకాకుండా నాటిన మొక్కలను సంరక్షిస్తామని పలువురు కౌన్సిలర్లు, అధికారులు, మహిళలు తెలిపారు. పలు వీధులలో చెత్తా చేరాలని తొలగించి, పిచ్చి మొక్కలను, ముళ్ళ పోదలను తొలగింపజేసి దూర ప్రాంతంలో గల డంపింగ్ యార్డ్ లో పారవేశారు. ప్రతి ఒక్కరు తమ ఇంటి ముందు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఇంటి ముందు పూల మొక్కలను, లేదా తమకు అవసరమయ్యే మొక్కలను నాటుకొని పెంచి పెద్ద చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో యువకులు, మహిళలు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ముందు డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసులు ధర్నా

**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన బాల్కొండ డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసులు బాల్కొండ గ్రామపంచాయతీ ముందు ధర్నా నిర్వహించారు. డబుల్ బెడ్ రూమ్ కాలనీలో వర్షపు నీటితో కాలనీ బురద గుంటలుగా మారిందని, సీసీ డ్రైనేజీ లు, విద్యుత్ సౌకర్యాలు లేవని, తాగునీటి సదుపాయం సైతం కల్పించాలని, వర్షపు నీటి వల్ల దోమలు పెరిగిపోయాయని, కుక్కలు, పందులు కాలనీ వద్దే నివాసం ఏర్పాటు చేసుకుని ఉంటున్నాయని, దీంతో కాలనీవాసులు అంటు వ్యాధులు, మలేరియా, డెంగ్యూ, పలు అంటువ్యాధులు సోకే అవకాశాలు ఉన్నాయని కాలనీవాసులు నిరసన వ్యక్తం చేస్తూ అధికారులకు విన్నవించారు. డబుల్ బెడ్ రూమ్ కాలనీలో గ్రామపంచాయతీ అధికారులు బలవంతంగా ఇంటి పన్ను నీటి పనులు వసూలు చేస్తున్నారని, సౌకర్యాలు కల్పించ లేక పోతున్నారని వారు వాపోయారు. ఇకనైనా తమ డబుల్ బెడ్ రూమ్ కాలనీలో అన్ని సదుపాయాలు కల్పించాలని మండల ఎంపీడీవో గంగామోహన్ కు, స్థానికగ్రామపంచాయతీ అధికారికి పలు సమస్యలతో



కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.

# ప్రమాదాలకు నిలయంగా మారిన మర్రి ఊడలు

**-వినాయక విగ్రహాలను తరలించే వాహనాలకు ఇబ్బందికరంగా మారిన మర్రి ఊడలు**

**-ప్రజల సౌకర్యం కోసమే మర్రి ఊడల తొలగింపు**

**-17వ కౌన్సిలర్ షైమీద బేగం తనయుడు హసీబ్**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** ద్విచక్ర వాహనదారులకు మర్రి ఊడలు యమపాశాలుగా మారాయని 17వ వార్డు కౌన్సిలర్ షైమీదా బేగం తనయుడు హసీబ్ అన్నారు. రహదారి కనిపించకుండా పెరిగిన మర్రి ఊడలను తొలగించామని స్పష్టం చేశారు. శనివారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని రాజీవ్ నగర్ కాలనీ సమీపంలో దారిని కనిపించకుండా పెరిగిన మర్రి ఊడలను తొలగించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని 17వ వార్డు కౌన్సిలర్ షైమీద బేగం తనయుడు హసీబ్ మాట్లాడుతూ వికారాబాద్ నుండి అనంతగిరి తాండూర్ వైపు వెళ్లే వాహనదారులకు మర్రిఊడలు ఆటంకంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజీవ్ నగర్ ప్రజలకు ప్రధాన రహదారికి చేరుకోవడానికి మర్రి ఊడలు ప్రమాదకరంగా మారాయని ఆయన తెలిపారు. ద్విచక్ర వాహనదారులకు రహదారిలో వెళ్లే వాహనాలు కనిపించక ఎందరో ప్రమాదాలకు గురయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. వినాయక విగ్రహాలను తరలించే వాహనాలకు మర్రి ఊడలు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని ఆయన చెప్పారు. రాజీవ్ నగర్ ప్రజల ఒత్తిడి మేరకు పెరిగిన మర్రి ఊడలను తొలగించవలసి వచ్చిందని స్పష్టం చేశారు. మర్రి ఊడలు తొలగించినందుకు ద్విచక్ర వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు. కౌన్సిలర్ షైమీదా బేగం తనయుడు హసీబ్ కు రాజీవ్ నగర్ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

# మోర్తాడ్ లో పూలన్ దేవి జయంతి వేడుకలు

**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గ మండల కేంద్రమైన మోర్తాడ్ మండల కేంద్రంలో దళిత సంఘం ఆధ్వర్యంలో పులన్ దేవి 60వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. పులాన్ దేవి చిత్రపటానికి పూలమాలలు వేసి, దళిత సంఘం నాయకులు నివాళులు అర్పించారు. దళిత సంఘం నాయకులు మాట్లాడుతూ, పులాన్ దేవి మాజీ పార్లమెంట్ సభ్యురాలు భూస్వాముల మీద తిరుగుబాటు చేసి, సమానత్వం కోసం, అన్యాయాలు చేసిన దొరలను 20 మంది దొరలను తిచకోత కోసిన, చంది పోటు మహారాణి పూలన్ దేవి అని పేర్కొన్నారు. స్త్రీలపై జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను, రూపు మార్చడానికి అనేక కార్యక్రమాలు చేసిందన్నారు. బందిపోటు భారత రాణి దేవి ప్రతి మహిళా ఆమెను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు అధ్యక్షులు రాజారం, ఉపాధ్యక్షులు బాబురావు, యం.రవి, కార్యదర్శి మామిడి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



# దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం

**-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**





**అక్షర విజేత పటాన్చెరు :** పటాన్చెరు నియోజకవర్గంలో నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తూ, ప్రతి ఒక్కరిలో దైవచింతన పెంపొందించేందుకు కృషి చేస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని కృషి డిఫెన్స్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ అభయాంజనేయ స్వామి హనుమాన్ దేవాలయంలో నిర్వహిస్తున్న విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా 200 కు పైగా దేవాలయాలు నిర్మించడంతోపాటు, పరమత సహనం పాటిస్తూ మసీదులు, ఆశిరా?నాలు, చర్చిలో నిర్మించి ప్రతి ఒక్కరిలో దైవచింతను పెంపొందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి, మంద కృష్ణ మాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం



**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలంలోని రామన్నపేట గ్రామంలో ఎమ్మార్పీఎస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో రామన్నపేట గ్రామ దళిత సంఘం, దళిత మహిళా సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు, దళిత సంఘం సభ్యులు నాయకులు, దళిత సంఘం మహిళా సభ్యులు నాయకులు మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ధర్మ శాసనం ఇచ్చిన తీర్పును కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే అమలు చేయాలని వారు ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును మాలలకు సైతం న్యాయం జరుగుతుందని, సుప్రీంకోర్టు తీర్పును వక్రీకరించవద్దని వారు కోరారు.

# ఘనంగా ఆదివాసి దినోత్సవ వేడుకలు



**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని సుంకేట్, ధర్మోర, మోర్తాడ్, పలు గ్రామాలలో ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఆయా గ్రామాలలో ఆదివాసి కుల సంఘాల ఆధ్వర్యంలో ఆదివాసి దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆదివాసి జెండాను ఎగరవేసి వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ఆదివాసి కుల సంఘాల సభ్యులు, పెద్దలు, నాయకులు మాట్లాడుతూ ఆదివాసులకు అన్ని రంగాలలో అన్ని ప్రభుత్వ పథకాలను అందించాలని, రిజర్వేషన్లు సైతం అమలు చేయాలని, ఆదివాసి హక్కులను సక్రమంగా అమలు చేయాలని వారు లేనియెడల ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో హక్కుల కోసం పోరాడుతామని వారు హెచ్చరించారు.

# కమ్మర్పల్లి ఎస్సైగా అనిల్ రెడ్డి



**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ ఎస్సై గా గత సంవత్సరం నుండి విధులు నిర్వహిస్తున్న అనిల్ కుమార్ బదిలీ అయ్యారని, బదిలీపై వెళ్లి కమ్మర్ పల్లి ఎస్సైగా బాధ్యతలు చేపట్టినట్లు సమాచారం.

# జోస్ అలుకాస్ జ్యువెలరీ షోరూంలో 60వ వార్షికోత్సవ సంబరాలు

## -బ్రోచర్ ఆవిష్కరించిన నగర మేయర్





**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :** జోస్ అలుక్కాస్ జువెలరీ షోరూం అధునాతన డిజైన్ లో బంగారు, వజ్రాభరణాలను అందుబాటులో ఉంచుతూ వినియోగదారుల అభిమానాన్ని చూరగొనడం అభినందనీయమని నగర మేయర్ దండు నీతూ కిరణ్ అన్నారు. శనివారం నగరంలోని హైదరాబాద్ రోడ్డులో గల జోస్ అలుక్కాస్ 60వ వార్షికోత్సవ వేడుకల ప్రారంభ కార్యక్రమం షోరూం ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నగర మేయర్ దండు నీతూ కిరణ్ కేక్ కట్ చేసి సంబురాలను ప్రారంభించారు. మేయర్ చేతుల మీద బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జోస్ అలుక్కాస్ ఆభరణాల రంగంలో 60 వసంతాలు పూర్తి చేసుకోవడం గొప్ప విషయం అన్నారు. వినియోగదారులకు నాణ్యమైన ఆభరణాలను అందించడంతోనే ప్రజల మన్ననలు పొందారని కొనియాడారు. ఆభరణాల వ్యాపారం తో పాటు సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టడం హర్షణీమన్నారు. సిఎస్ఆర్ ఫండ్ ద్వారా పాఠశాలకు డిజిటల్ పాఠాలు బోధించడానికి వీలుగా టీవీలు, ఫర్నిచర్ అందజేశారని వివరించారు. ఆరు వారాల పాటు వినియోగదారులకు లక్కీ డ్రా ద్వారా బహుమతులు అందజేయడానికి



ఏర్పాట్లు చేశారన్నారు. ఆరు కోట్ల రూపాయల బహుమతులు ఆరు వారాలపాటు అందించనున్నారని తెలిపారు. ప్రతివారం లక్కీ డ్రా ద్వారా విజేతలకు గృహోపకరణాలు బహుమతులుగా అందించడానికి అందుబాటులో ఉంచారన్నారు. ప్రతి కొనుగోలుపై బహుమతులు అందజేస్తున్నారని తెలిపారు. మెగా బంపర్ బహుమతులుగా ఆరు కార్లు అందజేస్తున్నారని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ ధనీష్, ఫ్లోర్ మేనేజర్, సిబ్బంది, వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

# మొట్ల పల్లి గ్రామంలో వారంతపు సంత ప్రారంభం





**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళ పల్లి మండలం మొ ట్లపల్లి గ్రామంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో నూతనంగా వారాంతపు సంత ప్రారంభం. ప్రారంభానికి ముఖ్యఅతిథిగా మొగుళ్ళపల్లి ఎస్సై అశోక్ పాల్గొని ప్రారంభం చేశారు. ఎస్సై మాట్లాడుతూ వారంతపు సంత ఈ గ్రామ ప్రజలకు మరియు చుట్టుపక్కల గ్రామా ప్రజలకు కూడా కూరగాయలకు నిత్యవసర వస్తువులకు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు చుట్టుప్రక్కల గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పి.హెచ్.సి లో స్వచ్ఛదనం పచ్చదనం



**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రంలో గల ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వ వైద్యులు, ఆస్పత్రి సబ్ యూనిట్ అధికారి సి.హెచ్ మురళి ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది బాలకొండ పోచమ్మ వీధిలో ఇంటింటా సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీవాసులు దోమల బారిన గురి కాకుండా ఉండేందుకై నీటి గుంతలలో, మురుగు కాల్వలలో, సీసీ వద్ద గల ప్రాంతాలలో దోమల మందులు పిచికారి చేయించి స్ప్రే చేయించారు. అంతేకాకుండా ఆయిల్ బాల్ సైతంవేశారు. ఈ కార్యక్రమంలో జి.పి. కార్యదర్శి, వైద్య సిబ్బంది మోరమ్మ, ఆశ,తదితరులు పాల్గొన్నారు.

# టేక్మాల్ సొసైటీ లో అవినీతి జరిగిందని నిరూపిస్తే నేను ఏ శిక్షకైన సిద్ధం

## -కాంగ్రెస్ నిరాధారమైన వ్యాఖ్యలను కండించిన చేర్మేన్ యశ్వంత్ రెడ్డి



**అక్షరవిజేత,టేక్మాల్ :** తనపై కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన అవినీతి ఆరోపణలను టేక్మాల్ మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ యశ్వంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. టేక్మాల్ లో శనివారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. తాను 10 సంవత్సరాలుగా సొసైటీ చైర్మన్ గా పని చేస్తున్నానని సొసైటీని జిల్లాలో ఆదర్శవంత సొసైటీగా తీర్చిదిద్దానని ఆయన తెలిపారు. రాజకీయంగా కక్ష సాధింపు చర్యల్లోని భాగంగా తనపై కొందరు వ్యక్తులు అవినీతి ఆరోపణలు చేస్తున్నారని ఆయన అన్నారు. తాను ఇలాంటి అవినీతికి పాల్పడలేదని ఒకవేళ అవినీతికి పాల్పడినట్టు రుజువు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ సహకారంతో సొసైటీ వైస్ రెండవ సారి తాను సొసైటీ చైర్మన్ గా నియమించబడ్డానని నమ్మకంతో పని చేస్తూ రైతులకు సేవ చేస్తున్నాని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ మల్లయ్య, డైరెక్టర్లు కిషన్, శ్రీశైలం, బీఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప, జిల్లా యువత కార్యదర్శి నాయికోటీ భాస్కర్, మండల నాయకులు సిద్దయ్య, చింతా రవి,గోవిందా చారి,యంపి సలీం,యాదయ్య, సాయిలు, మహేందర్, సత్యం,సలావదీన్, తదితరులు ఉన్నారు.

# మర్పడగ క్షేత్రాన్ని దర్శించిన కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ ఇందుప్రియ



**అక్షర విజేత కొండపాక :** కొండపాక మండలం మర్పడగ గ్రామంలోని శ్రీ విజయదుర్గా సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రాన్ని కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియాచంద్రశేఖర్ రెడ్డి శనివారంనాడు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు శ్రీ విజయదుర్గా మాతకు, సంతాన మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు.అనంతరం క్షేత్ర నిర్వాహకులు చెప్పెల హరినాథశర్మ ఆశీస్సులు తీసుకున్నారు.మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియాచంద్రశేఖర్ రెడ్డి వెంట కామారెడ్డి కౌన్సిలర్ లు శివకృష్ణమూర్తి,వంశీకృష్ణ,మాజీ కౌన్సిలర్ జూలూరి సుధాకర్ తదితరులు ఉన్నారు

# కొడకంచి అంజగౌడ్ జ్ఞాపకార్థం!

## -కొడకంచి బ్రదర్స్ ఆధ్వర్యంలో మహా అన్నదానం!!




**అక్షర విజేత ,శివంపేట.** : శివంపేట మండల కేంద్రంలోని చిన్నగొట్టిముక్కుల గ్రామ శివారులో అభయారణ్యంలో స్వయంభుగా వెలసిన శ్రీ సహకార ఆంజనేయ స్వామి దేవాలయం చాకరిమెట్ల పరిసర ప్రాంతాలు శ్రావణమాసం సందర్భంగా భక్తులతో కిటకిటలాడింది,ఆంజనేయ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేకలంకరణ నిర్వహించి మంగళ హారతులు,నైవేద్యాలు సమర్పించారు,భక్తులు స్వామివారిని దర్శించుకుని శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం ఆచరించి,ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు,శివంపేట గ్రామ వాస్తవ్యులు కీర్తిశేషులు కొడకంచి సత్య గౌడ్ జ్ఞాపకార్థం వారి కుమారులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్,రవీందర్ గౌడ్,నరసింహులు గౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు నాలుగు సంవత్సరాలుగా శ్రావణమాసంలో ఆంజనేయ స్వామి సన్నిధిలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు,శనివారం సుమారుగా వెయ్యి మంది భక్తులు అన్నదాన వితరణ కార్యక్రమంలో భుజించారు అని అన్నారు,శ్రావణమాసం సందర్భంగా ప్రతి శనివారం భక్తులు తాకిడి పెరుగుతుంది అని,దానికి అనుగుణంగా 1500 మంది నుంచి 2000 మంది భక్తులు తినే విధంగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు,ఈ కార్యక్రమంలో కొడకంచి అశోక్ గౌడ్,కోడకంచి సుదర్శన్ గౌడ్,నారంరావు,సాయి గౌడ్,శివప్రసాద్ గౌడ్,సందీప్ గౌడ్,దశరథ్, తదితరులు పాల్గొన్నారు.

# బంగ్లా ఆగడాలపై భగ్గుమన్న తాండూరు

## -స్వచ్ఛంద బంద్ పాటించిన వ్యాపారస్తులు

## -హిందూవులు అందరూ సంఘటితంగా పోరాడాలి

## - తాండూరు డీఎస్పీకి వినతిపత్రం అందించి






**అక్షర విజేత, తాండూర్:** : బంగ్లాదేశ్ లో హిందువులపై అరాచకాలు, విధ్వంసాలపై వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణం శనివారం స్వచ్ఛంద బంద్ జరిగింది. తాండూరు ఐక్యవేధిక పిలుపు మేరకు చేపట్టిన నిరసన యాత్రలో హిందువులు, తాండూరు పట్టణం నియోజకవర్గం లోని వ్యాపారులు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. హిందువుల పై నరమేధం, దౌర్జన్యదాడులను నిరసిస్తూ తాండూరు ఐక్యవేధిక స్వచ్ఛంద బంద్ కు పిలుపును ఇవ్వడంతో. శనివారం తాండూరు పట్టణం నెహ్రూ గంజ్ ఎల్లమ్మ దేవాలయం నుంచి శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పార్టీలకతీతంగా రాజకీయ నాయకులు, సంఘాల నాయకులు, వ్యాపారులు, భారీ ఎత్తున పాల్గొన్నారు.

భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. సేవ్ హిందూస్తాన్ ఇన్ బంగ్లాదేశ్ బ్యానర్ ను ప్రదర్శిస్తూ నేతలు, వ్యాపారులు, యువకులు కదం తొక్కారు. పురవీధులు నినాదాలతో మార్మోగింది. పట్టణంలోని ఇందిరా చౌరస్తాలో మానవ హారం నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బంగ్లాదేశ్ లో హిందువులపై నరమేధం, దాడులను ముక్తకంఠంతో ఖండించారు. దాడులకు పాల్పడుతున్న విద్రోహ శక్తులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బంగ్లాదేశ్ లోని హిందువులను రక్షించాలన్నారు. అదేవిధంగా బంగ్లా పరిస్థితులు భారతదేశంలో తలెత్తకుండా హిందువులు ఐక్యం కావాలన్నారు. దేశంలో విద్రోహ వ్యతిరేక విధానాలకు పాల్పడే వారిని తరిమికొట్టాలన్నారు. దాడులకు పాల్పడేందుకు యత్నిస్తే హిందువులు అందరూ సంఘటితం కావాలన్నారు. అనంతరం తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు యు.రమేష్ కుమార్, రజనీకాంత్, సుదర్శన్ గౌడ్, నాగారం మల్లేశం, మంకాల రాఘవేందర్, బంటారం భద్రేశ్వర్, పలువురు వ్యాపారులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# చిన్నంబావి మండల పోలీస్ వారి విజ్ఞప్తి





**అక్షర విజేత చిన్నంబావి :** చిన్నంబావి మండల పరిధిలోని పట్టణలు మరియు వివిధ గ్రామాల ప్రజలకు,విద్యావంతులకు,యువతకు,అన్ని పార్టీల నాయకులకు చిన్నంబావి మండల ఎస్సై పబ్బతి రమేష్ విజ్ఞప్తి ఏమనగా గత కొంత కాలంగా మేము వివిధ రూపాలలో చెప్పినా కూడా ఎవ్వరూ కూడా ట్రాఫిక్ నిబంధనలు పాటించడం లేదు,వారి ద్విచక్ర వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్నారు,మైనర్ బాలలకు వాహనాలను ఇస్తున్నారు,ట్రిపుల్ రైడింగ్,అతివేగంగా అజాగ్రత్తగా వెళ్ళడం,రోడ్లపైనే ఎక్కడ పడితే అక్కడ వాహనాలను నిలిపి సామాన్య ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు గురి చేస్తున్నారు.కనీస అవగాహన లేకుండా వాహనాలను నడిపి రొడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు.కావున అందరికీ పోలీస్ వారి హెచ్చరిక లైసెన్స్ లేకుండా,నెంబర్ ప్లేట్ లేకుండా,ట్రిపుల్ రైడింగ్,మొబైల్ రైడింగ్, అతివేగంగా అజాగ్రత్తగా నడపడం వంటి నేరాలు ఎవరు చేసినా అటువంటి వారు చట్టాన్ని అతిక్రమించినట్లుగా భావించి కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.నెంబర్ ప్లేట్ లేని బండ్లను సీజ్ చేయడం జరుగుతుంది.కావున అందరికీ విజ్ఞప్తి చట్టాలను గౌరవించి అందరూ చట్టం పరిధిలో గౌరవంగా జీవించాలని కోరుకుంటున్నాము, అని చిన్నంబావి మండల ఎస్సై పబ్బతి రమేష్ ఓ ప్రకటన విడుదల చేశారు

# చిన్నంబావి మండల పోలీస్ వారి విజ్ఞప్తి



**అక్షర విజేత చిన్నంబావి :** చిన్నంబావి మండల పరిధిలోని పట్టణలు మరియు వివిధ గ్రామాల ప్రజలకు,విద్యావంతులకు,యువతకు,అన్ని పార్టీల నాయకులకు చిన్నంబావి మండల ఎస్సై పబ్బతి రమేష్ విజ్ఞప్తి ఏమనగా గత కొంత కాలంగా మేము వివిధ రూపాలలో చెప్పినా కూడా ఎవ్వరూ కూడా ట్రాఫిక్ నిబంధనలు పాటించడం లేదు,వారి ద్విచక్ర వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్నారు,మైనర్ బాలలకు వాహనాలను ఇస్తున్నారు,ట్రిపుల్ రైడింగ్,అతివేగంగా అజాగ్రత్తగా వెళ్ళడం,రోడ్లపైనే ఎక్కడ పడితే అక్కడ వాహనాలను నిలిపి సామాన్య ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు గురి చేస్తున్నారు.కనీస అవగాహన లేకుండా వాహనాలను నడిపి రొడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు.కావున అందరికీ పోలీస్ వారి హెచ్చరిక లైసెన్స్ లేకుండా,నెంబర్ ప్లేట్ లేకుండా,ట్రిపుల్ రైడింగ్,మొబైల్ రైడింగ్,అతివేగంగా అజాగ్రత్తగా నడపడం వంటి నేరాలు ఎవరు చేసినా అటువంటి వారు చట్టాన్ని అతిక్రమించినట్లుగా భావించి కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. నెంబర్ ప్లేట్ లేని బండ్లను సీజ్ చేయడం జరుగుతుంది.కావున అందరికీ విజ్ఞప్తి చట్టాలను గౌరవించి అందరూ చట్టం పరిధిలో గౌరవంగా జీవించాలని కోరుకుంటున్నాము, అని చిన్నంబావి మండల ఎస్సై పబ్బతి రమేష్ ఓ ప్రకటన విడుదల చేశారు

# చుక్క బాలమణికి మెరుగైన వైద్యం కోసం ఆర్థిక సహాయం అందజేయించిన సంఘ సేవకులు!

## -మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!!



**అక్షర విజేత ,శివంపేట.** : శివంపేట మండల కేంద్రంలోని దొంతి గ్రామంలో చుక్క బాలమణి అనారోగ్యంతో బాధపడుతుందని స్థానికులు శివంపేట మండల ఆపద్బాంధవుడు ,సంఘ సేవకులు మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా దృష్టికి తీసుకువెళ్లారు. తక్షణమే వారి కోరిక మేరకు చుక్క బాలమణికి మెరుగైన వైద్యం కోసం ఐదు వేల రూపాయలు సొంత నిధులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులుపిట్ల సత్యనారాయణ, ఎల్ఐసి శ్రీనివాస్ గుప్తా,భూద్దుల బిక్షపతి, గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షులు సత్యనారాయణ, టిఆర్ఎస్ పార్టీ మండల ప్రచార కార్యదర్శి ఎరుకల సత్యనారాయణ, పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటిని అవినీతి మయంగా మార్చారు - అర్బన్ ఎమ్మెల్యే



**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :** నిజామాబాద్ మున్సిపాలిటిని అవినీతి మయంగా మార్చారని, అందుకు నిదర్శం శుక్రవారం మున్సిపాల్ ఆర్ఐ నరేందర్ ఎసిబి కి చిక్కడమే నిదర్శనమని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మున్సిపాల్ అధికారిపై జరిగిన ఏసీబీ దాడులపైన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ స్పందిస్తూ నిజామాబాద్ మున్సిపాలిటీ అంటేనే అవినీతికి కేరఫ్ అడ్డాగా మారిందని, తను గెలిచినప్పటి నుండి ఇదే విషయంపై పలుమార్లు హెచ్చరించడం జరిగిందని, శుక్రవారం రోజున ఓ అధికారి ఇంట్లో జరిగిన ఏసీబీ దాడుల్లో 6 కోట్లకు పైగా నగదు, పెద్దమొత్తంలో బంగారు ఆభరణాలు, విలువైన ఆస్తుల దస్తవేజులు దొరకడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. మున్సిపాల్ వివిధ శాఖల్లో అవినీతి తిమింగిలాలు ఇంకా ఉన్నాయని, మున్సిపాల్ అవినీతి ప్రక్షాళన ఇంకా జరగాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ అవినీతి పరులైన అధికారులు ఉన్నంత కాలం సామాన్యులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందని ద్రాక్షల మిగిలిపోతాయాని, మునిసిపల్ కమీషనర్, జిల్లా కలెక్టర్, క్రిందిస్తాయి అధికారులపైన శాఖల పైన ఎప్పటికప్పుడు న్యాయ సమీక్షా నిర్వహించుకొని ప్రజలకు న్యాయభద్ధమైన పాలన అందించాలని కోరారు. అలాగే నగర ప్రజల నుండి దోచుకున్న ప్రతి పైసా నగర అభివృద్ధికే ఖర్చుపెట్టాలని ఆ సొమ్ముపై ఇందూర్ నగర ప్రజలకే హక్కు ఉంటుందని, ఏసీబీ అధికారులు రికవరీ చేసిన అక్రమ ఆస్తులు తిరిగి మునిసిపల్ ఖాతాలో జమచేసి అభివృద్ధికి ఖర్చు చేయాలనీ డిమాండ్ చేసారు.

# జాతీయ ఫైలేరియా మరియు నూలు పురుగుల నిర్మూలన కార్యక్రమంలో పాల్గొన్న పృథ్వీరాజ్



**అక్షర విజేత పటాన్చెరువు :** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు జిహెచ్ఎంసి పరిధిలోని జాతీయ ఆరోగ్య సంస్థ మరియు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ ఫైలేరియా మరియు నూలి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా పటాన్చెరు పట్టణంలోని జిహెచ్ఎంసి కార్యాలయం నందు పలువురికి ఫైలేరియా మాత్రలు వేయడం జరిగింది. కార్యక్రమానికి అతిథిగా హాజరై ఆశా వర్కర్ల అంకిత భావంతో పనిచేస్తున్నారని అభినందిస్తూ, ప్రతి ఒక్కరూ వారి ఇంటి పరిసరాలలో నీటి తడిని ఉంచకుండా దోమల నిర్మూలనకు తగిన ప్రాధాన్యం అందించాలని రోగాల బారిన పడకుండా తమకు తాము స్వీయ నియంత్రణ పాటించాలని పృధ్వీరాజ్ గారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో హుస్సేన్ గారు, ఆశా వర్కర్లు, MDR ఫౌండేషన్ ప్రెసిడెంట్ మధు, సభ్యులు ప్రణీత్ చారి, ఇజ్రాయిల్, వినయ్ గౌడ్, ప్రణయ్, ఖాజా, ఆమెర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారిణి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ రూరల్ మండల్ పరిధిలోని తిరుమన్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ రాజశ్రీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిబ్బంది సమయం పాలన పాటిస్తూ రోగులకు వైద్య సేవలు అందించాలని కోరారు. విధుల్లో ఉన్న ఎం.ఎల్.హెచ్.పి అఖిల్ అంటువ్యాధుల నియంత్రణ, జాతియ ఆరోగ్య కార్యక్రమాల అమలు, తదితర అంశాలపై సూచనలు ఇచ్చారు. పి.హెచ్.సి.ని, పి.హెచ్.సి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవా లని సీజనల్ వ్యాధులకు సరిపడా మందులను అందుబాటులో ఉంచాలని, స్వచ్ఛదనం పచ్చదనంలో భాగంగా ఆరోగ్య కేంద్ర పరిధిలో మొక్కలు నాటాలన్నారు. ఆరోగ్య కేంద్రం సిబ్బంది నియామకంకై ఉన్నతాధికారులతో చర్చిస్తానని తెలియజేశారు. జిల్లాలోని ఆరోగ్య కేంద్రాలు అన్నింటిలో వారికి కేటాయించిన టార్గెట్ కనుగుణంగా హరితహారాన్ని నిర్వహించి మొక్కలు నాటాలనీ తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా వైద్య సిబ్బంది ఎవరు కూడా విధుల పట్ల అశ్రద్ధ వహించరాదని ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ఆరోగ్య సేవలను సకాలంలో అందించాలని, ఎక్కడ అంటు వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త పడాలన్నారు. ఈ సందర్భంగా హాజరు పట్టికను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏవో చందర్, ఎమ్మెల్ హెచ్.పి అఖిల్, హెచ్ఈఓ నాగరాజు, సూపర్వైజర్ మధుకర్, ఆశా కార్యకర్త పాల్గొన్నారు.

# 13 నుండి 15 వరకు 'హర్ ఘర్ తిరంగా' ను విజయవంతం చేయాలి

### -ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకురి నరసింహ

### -ప్రతి ఒక్కరు ఇంటిపై జాతీయ జెండా ఎగర వేయాలి



**అక్షరవిజేత, దేవరకొండ :** హర్ ఘర్ తిరంగా ప్రచారంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపునందుకొని ఈనెల 13 నుండి 15వ తేదీ వరకు ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల పై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు అంతేకాకుండా ప్రతి ఒక్కరు త్రివర్ణ పతాకంతో దిగిన సెల్ఫీలను హర్ ఘర్ తిరంగా వెబ్ సైట్ లో అప్ లోడ్ చేయాలని కోరారు. ఈ సందర్భంగా అంకూరి నరసింహ మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా ప్రచారం రెండేళ్లలో జాతీయ ఉద్యమంగా మారిందని అన్నారు ఆగస్టు 15 రానున్న నేపథ్యంలో దీని గురించి మోడీ ప్రస్తావించారు గత కొన్నేళ్లుగా దేశంలో ప్రతి ఒక్కరిలోనూ దేశభక్తి పెరుగుతుంది అన్నారు గత ఏడాది మాదిరిగానే ఈ సంవత్సరం ఆగస్టు 15 కూడా ఘనంగా నిర్వహించాలని అన్నారు ఈ కార్యక్రమంలో దేవరకొండ మండల అధ్యక్షులు పబ్బు సైదులు , పట్టణ ప్రధాన కార్యదర్శి జల్దా భాస్కర్, నేరేడు గుమ్ము ప్రధాన కార్యదర్శి నాగిళ్ల ఆంజనేయులు, దళిత మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్ర బిక్షపతి, చిత్రాల నాగేంద్ర, దర్శనం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బాబా సాహెబ్ అంబేద్కర్ మహా శిల్పంపై విధ్వంసం చేయడం సిగ్గుచేటు

### -వైఎస్ఆర్సిపి పార్టీ కె వి బి పురం మండల కన్వీనర్ జి.కే తీవ్ర ఆరోపణ



**అక్షర విజేత కెవిబిపురం :** ఆంధ్ర ప్రదేశ్ లోని విజయవాడలో ఆగస్టు 8వ తేదీ అంబేద్కర్ సామాజిక న్యాయ మహా శిల్పం పై రాత్రి సమయాల్లో లైట్లు అర్పి ఇనుప రాడ్లతో పేర్లను ధ్వంసం చేయడంపై తిరుపతి జిల్లా కేవీబీపురం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ధ్వజమెత్తారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి మండల కన్వీనర్ ( ఏపీ హిస్టరీ అకాడమిక్ మాజీ డైరెక్టర్) జి కృష్ణయ్య నేత్రత్వంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. సత్యవేడు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త నూక తోటి రాజేష్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో వైసిపి పార్టీ నేతలు కార్యకర్తలు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు ఇందులో భాగంగా శనివారం కృష్ణయ్య నేతృత్వంలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహిస్తూ విజయవాడ నడిబొడ్డులో మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి దళితుల మనోభావాలను గుర్తించి (ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ) 400 కోట్ల రూపాయలు తో అంబేద్కర్ విగ్రహాన్ని (ప్రపంచంలోనే ఎత్తైన విగ్రహం) ఏర్పాటు చేయించి స్మృతి వనాన్ని ఏర్పాటు చేయించిన విషయాన్ని ఆయన గుర్తు చేస్తూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రారంభం నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలను కార్యకర్తలను టార్గెట్ చేస్తూ దాడులు చేయడం ఆస్తులను ధ్వంసం చేయడం అక్రమ కేసులు బనాయించడం చేయడమే కాకుండా దళితుల మనోభావాలు దెబ్బ తినే విధంగా ఈనెల 8వ తేది రౌడీ మొక్కలు అంబేద్కర్ విగ్రహాన్ని టార్గెట్ చేస్తూ శిలాఫలకంపై ఉన్న పేర్లను రాడ్లతో లైట్లు ఆర్పి ధ్వంసం చేయడం దళితుల మనోభావాలను దెబ్బతీయడమేనని కృష్ణయ్య తో పాటు నేతలు తీవ్రంగా విమర్శించారు వైయస్ జగన్మోహన్ రెడ్డి 2019 నుంచి 2024 వరకు ముఖ్యమంత్రిగా కొనసాగిన సమయంలో ఐదు సంవత్సరాలు నవరత్నాలు పథకాలు ప్రవేశపెట్టి 38 సంక్షేమ పథకాలను సచివాలయ వ్యవస్థ ద్వారా వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పార్టీలు చూడకుండా కులాలు చూడకుండా మతాలు చూడకుండా అర్హత ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందించిన తీరును ఈ సందర్భంగా ఆయన తెలిపారు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు సంక్షేమ పథకాలు ఎక్కడికక్కడ నిలిచిపోయిందని ఆరోపించారు వైసీపీ ప్రభుత్వం హయాంలో నాడు నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలు రూపురేఖలు మారిన విషయాన్ని గుర్తు చేశారుప్రస్తుతం ప్రజలందరూ వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఎందుకు పోగొట్టుకున్నామో అన్న ఆలోచనలు పడిపోయారని తెలిపారు చివరకు ఓటమి ప్రభుత్వం లో ఉన్న రౌడీ మూకలు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాల సైతం స్మృతి వనాలను సైతం వదిలిపెట్టడం లేదని ఎంతో దళితుల మనోభావాలు తీవ్రంగా దెబ్బ తినే విధంగా ఓటమి ప్రభుత్వం పరిపాలన చేస్తున్నదని వారు ఘాటుగా విమర్శించారు ప్రభుత్వం ఏర్పడ్డాక సంక్షేమ పథకాలు అందించడం మానేసి దాడులకు శ్రీకారం చుట్టారని ఇది మంచి పద్ధతి కాదని ఆయన తెలిపారు ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేతలు నందకుమార్ లాలీ బాబు యాదవ్ దశరథ రామ్ రెడ్డి పర్వతల బాలసుబ్రహ్మణ్యం డేవిడ్ రమేష్ అరుణ్ కుమార్ దయాకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు

Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL 02009,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com